www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 24 ఫిబ్రవరి 2024
5

ఆరోగ్య సురక్షలో 350 మందికి వైద్యసేవలు

ప్రజాశక్తి -మామిడికుదురు.

పెదపట్నంలంక గిడుగు వారిపాలెం లో శుక్రవారం నగరం పిహెచ్‌సి వైద్యాధికారి కెజె.ప్రశాంత్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. వై ద్యాధికారులు మాధురి, అనూష, హుసేన్ 350మందికి వైద్య సేవలందించారు. వై సి పి మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాము మాట్లాడతు ఆరోగ్య వంతమైన సమాజంలో పేదలు జీవించాలనే లక్ష్యంతో సిఎం జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు కొమ్ముల జంగమయ్య, కె.సూరి బాబు, వి.నాగశ్వరావు, పంచాయతీ కార్యదర్శి డి.సురేస్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు అందిసున్న డాక్టర్ ప్రశాంత్

వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివి

▸ మంత్రి పినిపే విశ్వరూప్

ప్రజాశక్తి-అమలాపురం

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వారధులు వాలంటీర్లని, వారి సేవలు వెలకట్టలేనివని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ కొనియాడారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం నందు వాలంటీర్లకు అభినందన సత్కార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పురస్కారాలు ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరుసగా నాలుగో ఏడాది సిఎం వాలంటీర్లకు అభినందన కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. శాసన మండలి సభ్యులు కుడిపూడి సూర్యనారాయణ, రావు పురపాలక సంఘ ఛైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి వార్డ్ మెంబర్లు తదితరులతో కలిసి వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పుర స్కారాలు ప్రదానం చేశారు. మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా వాలంటీర్లు అందించిన సేవలు అమోఘమని వీటన్నింటిని పరిగణనలో తీసుకుని చిరు కానుకగా పురస్కారాలను అందించడం జరుగుతోందన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల ఫలాలను వాలంటీర్ వ్యవస్థ ప్రజలకు చేరువ చేస్తోందన్నారు. వాలంటీర్లు తమ పరిధిలోని 50 లేదా 75 కుటుంబాలకు చేదోడువాదోడుగా నిలుస్తూ నిస్వార్థంగా సేవలందిస్తున్నారన్నారు. వీరి సేవలకు గుర్తింపుగా పురస్కారాలను రాష్ట్ర ప్రభుత్వం ఏటా ప్రదానం చేస్తోందని వివరించారు.

శాసనమండలి సభ్యులు కుడిపూడి సూర్యనారాయణ రావు, మాట్లాడుతూ వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి లాంటి వారని తెలిపారు. వాలంటీర్ల సేవలకు ప్రోత్సాహకంగా వాలంటీర్లను అవార్డులతో సత్కరించు కుంటున్నామన్నారు. ప్రతి వాలంటీర్ ఒక వజ్రంలాంటి వారన్నారు. సేవా వజ్ర పురస్కారం కింద రూ.45 వేల నగదు బహుమతి, సేవా రత్న పుర స్కారం కింద రూ.30వేల నగదు బహు మతి, సేవా మిత్ర పురస్కారం కింద రూ.15 వేలు నగదు బహుమతి అందించారు. వీటితో పాటు సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జి, మెడల్ లతో సత్కరించారు. ప్రజాప్రతి నిధుల అధికారుల సమక్షంలో వాలంటీర్ అభినందన సత్కార సభను పండగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రామ్ గోపాల్ మండల అధ్యక్షులు బొంతు గోవిందశెట్టి, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లను సత్కరిస్తున్న మంత్రి విశ్వరూప్, పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వంలో ఒక భాగం అని, రాష్ట్రాభివద్ధికి ఉద్యోగుల పాత్ర కీలకమని రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. శుక్రవారం మంత్రి నివాసంలో రవాణాశాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐ. రఘుబాబు ఆధ్వర్యంలో సంఘ నాయకులు మంత్రి పినిపే విశ్వరూప్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రవాణాశాఖ ఉద్యోగుల సంఘం రూపొందించిన నూతన సంవత్సర 2024 డైరీని మంత్రి విశ్వరూప్ ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐ రఘుబాబు మాట్లాడుతూ రవాణాశాఖ ప్రతిష్టను పెంచుతూ ప్రభుత్వానికి మంచిపేరు తేచ్చే విధంగా ఉద్యోగులు కష్టపడి పనిచేస్తున్నారన్నారు. మంత్రిని కలిసిన వారిలో అమలాపురం ఆర్‌టిఒ డి.అశోక్ ప్రతాప్, డైరీ కమిటీ చైర్మన్ వి.భరత్ కుమార్, ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం.రాజుబాబు, కార్యదర్శి కె వివి .నాగ మురళి, ఉపాధ్యక్షులు కె.రామ్మూర్తి, వి.నాగశంకర్, కోశాధికారి పి.దుర్గ ప్రసాద్, పిఎస్ఎన్ రాజు, తదితరులు ఉన్నారు.

గ్రూప్-2 పరీక్ష నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ ఆదివారం జరిగే గ్రూప్-2 రాత పరీక్ష నిర్వహణపై స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు అధికారులతో శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో గ్రూప్-2 రాత పరీక్షలు ప్రశాంత వాతావరణంలో విజయ వంతంగా నిర్వహించాలని రూట్ ఆఫీసర్లు, చీఫ్ సూపర్వైజర్లుకు సూచించారు. జిల్లావ్యాప్తంగా 10,788 మంది అభ్యర్థులు గ్రూప్-2 ఎపిపిఎస్‌సి రాతపరీక్షకు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. వీరికి 33 కేంద్రాల్లో 475 రూములు పరీక్షలు రాసేందుకు వీలుగా ఎంపిక చేశారన్నారు. రాత పరీక్ష నిర్వహణ కొరకు 11 రూట్ లుగా విభజించడం జరిగిందన్నారు. ప్రతి కళాశాల ప్రిన్సిపల్ చీఫ్ సూపరింటెండెంట్‌గా అదే కళాశాల్లో వ్యవహరిస్తారన్నారు. ఈ పరీక్షల నిర్వహణకు 528 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందన్నారు. 25వ తేదీ ఉదయం 10:30 గంటల నుంచి 1 గంట వరకు పరీక్షా సమయంగా నిర్దేశించారన్నారు. అదేవిధంగా 33 మంది లైజన్ అధికారులను నియమించామన్నారు. పోలీసులు ప్రశ్నాపత్రాలు తరలింపు భద్రత, పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతలు పర్య వేక్షించాలన్నారు. ట్రాన్స్‌కో అధికారులు పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. సిసి కెమెరాలు నిఘాలో పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల జిరాక్స్ కేంద్రాలను మూసివేయించాలన్నారు. రూట్ అధికారులు ప్రశ్నావళి పత్రాలను భద్రత నడుమ కేంద్రాలకు తరలించాలన్నారు. కార్యక్రమంలో ఎపిపిఎస్‌సి సెక్షన్ అధికారులు శంకర్రావు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు

విద్యా హక్కు చట్టం అమలుపై ప్రచారం

ప్రజాశక్తి - అంబాజీపేట

గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలలు అన్నీ విద్యా హక్కు చట్టంపై శుక్రవారం విద్యాశాఖ సిబ్బంది ప్రచారం నిర్వహించారు. గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలలు అన్నీ విద్యా హక్కు చట్టం 2009 సెక్షన్ 12(1)సి ప్రకారం ఐబి/సిబిఎస్‌ఇ/ ఐసిఎస్/ స్టేట్ సిలబస్ అమలు చేయాలని, 25 శాతం ఉచిత సీట్లు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఇఒ-1 కె.వెంకటేశ్వరరావు, ఎంఇఒ -2 మోకా ప్రకాష్ విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచార పత్రాలు అందించాలని ఉపాధ్యాయులకు వివరించారు. ఈ నెల 23 నుంచి వచ్చే నెల 14 వరకు అర్హులైన వారు 25 శాతం ఉచిత సీట్లకు నేరుగా గాని, వెబ్ సెట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని వివరములు ప్రచార పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు

మండపేట ఎపి విద్యా హక్కు చట్టంప్రకారం ప్రయివేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద పిల్లలకు 25 శాతం సీట్ల ఉచిత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఇఒ నాయుడు రామచంద్రరావు తెలిపారు. శుక్రవారం ఆయన వివరాలు వెల్లడించారు. దారిద్ర్య రేఖ దిగునన్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల పిల్లలు, అనాథలు, హెచ్‌ఐవి బాధితులు, విభిన్న ప్రతిభావంతులు దరఖాస్తుచేసుకోవచ్చన్నారు. సిబిఎస్ఇ, ఐసిఎస్ఇ, స్టేట్ సిలబస్ అనుసరిస్తున్న ప్రయివేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో ప్రవేశానికి అర్హులన్నారు. ఈనెల 23 నుంచి మార్చి నెల 14లోగా మీ సేవ లేదా మీ దగ్గరలో గల సచివాలయం, నెట్ సెంటర్లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. హెచ్‌టిటిపిఎస్:// సిఎస్ఇ.ఎపి.జిఒవి.ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తుచేసుకోవాలన్నారు. వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 18004258599ను సంప్రదించాలని ఎంఇఒ తెలిపారు.

అంబాజీపేటలో ప్రచారపత్రం అందిస్తున్న ఎంఇఒలు

29లోగా రెన్యువల్ చేసుకోవాలి

ప్రజాశక్తి-అమలాపురం

వ్యాపార సంస్థలకు రిజిస్ట్రేషన్ రెన్యువల్ ఈనెల 29 వ తేదీ లోపుగా చేయించాలని కార్మిక శాఖ సహాయ కమిషనర్ టి.నాగలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ దుకాణాలు, వాణిజ్య, వ్యాపార, భవన, ఇతర నిర్మాణ సంస్థలు, ఒప్పంద కార్మికులు, అంతరాష్ట్ర వలస కార్మికు లను వినియోగించే సంస్థలకు ఈ నెల 29వ తేదీ లోపుగా కార్మిక చట్టాల క్రింద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఇప్పటికే నమోదు అయిన సంస్థలకు రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయించు కోవాలని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ చట్టం- 2015 క్రింద వివిధ దుకాణాలు, సంస్థలు ఒకే రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, లైసెన్స్ పొందే వెసులుబాటు ఉందన్నారు.ఆ యా సంస్థల యజమాన్యాల సౌలభ్యం కోసం ఈ రిజిస్ట్రేషన్, రెన్యువల్ ప్రక్రియ సింగల్ విండో విధానంలో గ్రామ, వార్డ్ సచివాలయాలు, మీసేవ కేంద్రాలలో అందుబాటులో ఉందని, లేదా నేరుగా ఆన్లైన్ ద్వారా చేసుకునే అవకాశం ఉందన్నారు. నిర్ణీత గడువులోగా రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవనిహెచ్చరించారు.

'హెచ్‌ఐవి' పై అవగాహన

ప్రజాశక్తి-ముమ్మిడివరం

హెచ్‌ఐవి/ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ప్రభాకర్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక డా.ఎంజిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు శుక్రవారం జన కళ్యాణ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యం లో కళాజాత బృందంతో హెచ్‌ఐవి/ఎయిడ్స్‌పై నాటక రూపంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాపించ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. 18 ఏళ్లు నిండిన యువత ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐసిటిసి కేంద్రాల్లో హెచ్‌ఐవి/ఎయిడ్స్ పరీక్షలు ఉచితంగా చేయించు కోవచ్చున్నారు.కార్యక్రమంలో జన కళ్యాణ్ సంస్థ మేనేజర్ జి.శ్రీను చిన్నం శాంతి, కడలి సత్యనారాయణ, లింక్ వర్కర్ స్కీమ్ సూపర్ వైజర్ శ్రీను, ఫీల్డ్ ఎడ్యుకేటర్ గుర్రాల అమలతో పాటు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ ప్రభాకర్

కార్టూ'నిజం'

ఎన్నికల్లోపు... ఎప్పుడు ఏ పార్టీ కండువా అవసరం అవుతుందోని.. అన్నీ ఉతికారేసి బీరువాలో పెట్టానయ్యాగారూ..!!

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి -ముమ్మిడివరం

. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జెడ్‌పి బాలికల పాఠశాల్లో మొదటి విడత నాడు-నేడు పనులలో భాగంగా పూర్తయిన పనులను శుక్రవారం రాష్ట్ర విద్య మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బృందం పరిశీలించింది. రాష్ట్ర విద్య మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నాగార్జున యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగు పర్చేందుకు అమలు చేస్తున్న నాడు-నేడు పనులలో నిర్దేశించిన మేర నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. విడుదలైన కంపోనెంట్స్ ఎన్ని, ఇప్పటికి పూర్తయిన కంపోనెంట్స్ ఎన్ని అని బృందం సూక్ష్మ స్థాయి పరిశీలన చేసింది. అలాగే పాఠశాల్లో టాయిలెట్స్ నిర్వహణ సక్రమంగా ఉందా లేదా అని బృందం స్వయంగా పరిశీలించింది. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ బందం వెంట సర్వ శిక్ష అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ మధుసూదన రావు, మండల విద్యాశాఖాధికారి బి.రమణ శ్రీ, ఎంఇఒ -2 ఉదయ భాస్కర్‌లతో పాటు సెక్టోరియల్ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. పరిమళ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జెడ్‌పి బాలికల పాఠశాల్లో పనులు పరిశీలిస్తున్న బృందం

వక్కలంకలో వైసిపి శ్రేణుల పరిచయ వేదిక

ప్రజాశకి-అంబాజీపేట

వక్కలంక గ్రామంలో సర్పంచ్ వాసంశెట్టి రేవతి పెదబాబు ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా నియమితులైన నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి విప్పర్తి వేణుగోపాలరావు, వైసిపి మండల శాఖ అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పేరి కామేశ్వరావులను పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు. నాయకులు, గ్రామస్థులు, వాలంటీర్లు వారికి శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైసిపి అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, వక్కలంక రాధాకష్ణ, అడ్డగళ్ళ సాయిరాం, మట్టపర్తి హరి, గోసంగి కుమారస్వామి, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వక్కలంక సర్పంచ్ ఆధర్యంలో విప్పర్తి, శేఖర్, పికె.రావులకు సత్కారం

ఘనంగా భీమేశ్వరుని రథోత్సవం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రసిద్ధిగాంచిన పంచారామ క్షేత్రం ద్రాక్షారామ భీమేశ్వర స్వామి వారి రథోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవంలో భాగంగా జరిగిన ఈ రథోత్సవంలో యాత్రికులు పాల్గొన్నారు. స్వామివారి ఆలయం దగ్గర అలంకరించిన ఆలయంలో భీమేశ్వర స్వామి, మాణిక్యమ్మ వారి ఉత్సవ విగ్రహాలను రథంలో ఉంచి పూజా కార్యక్రమాలు నిర్వహించి ద్రాక్షారామం నుంచి వేలం పాలెం మీదుగా జగన్ నాయకుల సెంటర్, మార్కెట్, యానాం సెంటర్ మీదుగా వేగాయమ్మపేట వరకు రథోత్సవం నిర్వహించారు. అనంతరం ఇక్కడ గల ఆస్థాన మండపంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు పాల్గొన్న ఈ కార్యక్రమాలను ఆలయ ఇఒ పి.తారకేశ్వరరావు పర్యవేక్షించారు. రథం లాగేందుకు యువకులు పెద్ద ఎత్తున తరలిరావడంతో మెయిన్ రోడ్లు యాత్రికులతో కిటకిటలాడాయి.

ద్రాక్షారామ పురవీధుల్లో స్వామివారి రథోత్సవం

'ఒపిఎస్'ను అమల్లోకి తీసుకురావాలని వినతి

ప్రజాశక్తి-అమలాపురం

సిఎం జగన్ హామీ ఇచ్చినట్టుగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఒపిఎస్ విధానాన్ని అమలులోకి తీసుకురావాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు జనసేన పార్టీ మద్దతు కోరారు. శుక్రవారం మహాసంకల్ప యాత్రలో జనసేనపార్టీ అమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబుని కలిసి యుటిఎఫ్ సభ్యులు వినతి అందజేశారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ మరొక రెండు నెలల్లో ప్రభుత్వం మారబోతుందని, మీ అందరికి న్యాయం జరిగేలా జనసేనపార్టీ నిర్ణయం తీసుకుంటుంది అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పెంకే వెంకటేశ్వరరావు, జనరల్ సెక్రటరీ ఎంటివిఎస్.సుబ్బారావు, అల్లవరం మండల జనరల్ సెక్రెటరీ కెఎన్‌విఎస్.నారాయణ, ఉప్పలగుప్తం మండల అబ్జర్వర్ గుత్తుల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

రాజబాబుకు వినతి పత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నేతలు

పంట పొలాల పరిశీలన

'ప్రజాశక్తి' వార్తకు అధికారుల స్పందన

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండల పరిధిలోని కందికుప శివారు ఘాజింగి తిప్ప గ్రామంలో సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోయాయి. దీనిపై సాగునీరందని వరిచేలు శీర్షికన 'ప్రజాశక్తి'లో శుక్రవారం వార్త ప్రచురితమైంది. స్పందించిన మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఘాజింగ తిప్ప గ్రామంలో పంట పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామానికి పంతులు వారి విధానంలో సాగునీరు సరఫరా అవుతుందని ఆదివారం, సోమవారం దినాలలో పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల చేయడం జరుగుతుందని ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారని అన్నారు. వరి చేలకు నీరును అందించేందుకు ఇరిగేషన్ అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఆక్వా చెరువులకు సాగునీరును మళ్లించకుండగా ఇరిగేషన్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు .

ఘాజింగతిప్పలో నెర్రలు తీసిన పంట పొలాలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ శాఖ అధికారి

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట 132 కెవి.సబ్‌స్టేషన్ నందు శనివారం వార్షిక మరమ్మతులు చేసే నిమిత్తం మండలంలోని అన్ని గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

విలసవిల్లి గ్రామంలో ఆక్రమణదారుల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి కోరారు. విలసవిల్లి పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా జగనన్న ఇళ్ల పట్టాలు ఇచ్చే సమయంలో తమ గ్రామంలో ప్రభుత్వ భూమిని సంబంధిత అధికారులు గుర్తించారన్నారు. ఆ భూమిలో 90 మందికి పట్టాలు ఇవ్వవచ్చని నివేదిక ఇచ్చారని తెలిపారు. అయితే ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ ఆ భూమిని కొంతమంది రైతులు ఆక్రమించుకుని అనుభవిస్తున్నారని వారు అప్పట్లో పైరవీలు జరిపి ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా అడ్డుకున్నారన్నారు. తమ గ్రామంలో సర్వేనెంబర్ 169/ 2,110,109,116ల్లో గ్రామ పంచాయతీ భూమిని 90 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు అధికారులు గుర్తించారన్నారు. అయితే ఈ 90 మంది లబ్ధిదారులకు విలసవిల్లిలో కాకుండా పక్క గ్రామమైన కిత్తనచెరువు లో ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు సిద్ధపడ్డారని తెలిపారు. అందుకు లబ్ధిదారులు విముఖత చూపి తమ గ్రామం లోనే తమకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అప్పటి తహశీల్దార్ ను కోరారని తెలిపారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని తహశీల్దార్ మాట ఇచ్చి న్యాయం జరిగేటట్టు చూస్తామని చెప్పారని కానీ ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. దీంతో లబ్ధిదారులు ఇటీవల కలెక్టర్ కు స్పందనలో ఫిర్యాదు చేశారని తెలిపారు. గ్రామంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేయాల్సిన అవసరం లేదన్నారు. కావలసినంత ప్రభుత్వ భూమి ఉన్నందున గ్రామంలో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని ళ్ల స్థలాలు పట్టాలు అందజేసి ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చేం దుకు కృషి చేయాలన్నారు. ఇళ్ల పట్టాలు ఇవ్వడం వల్ల గ్రామం మరింత అభివృద్ధి చెందుతుం దన్నారు. సమావేశంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్,వైసిపి నాయకులు కర్రా చిన్న,కోలా ఏసు, పుత్సల ఏసు, విఆర్ఒ అహ్మద్ అలీషా, పంచాయతీ కార్యదర్శి దాసరి కృష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్ ఊర్మిళాదేవి

డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ తదితరులు

'దిబ్బగరువు' డ్రెయిన్‌లో చెత్త తొలగించాలి

ప్రజాశక్తి-మండపేట

దిబ్బగరువు మేజర్ డ్రెయిన్‌లో మురుగునీరు పారేందుకు ఆటంకం లేకుండా పెరిగిన పిచ్చి మొక్కలను, చెత్త తొలగించాలని మున్సిపల్ కమిషనర్ బి.రాము శానిటరీ ఇన్‌స్పెక్టర్ లావణ్యను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని 2వ వార్డులోని పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. వార్డులో ప్రతి వీధి తిరుగుతూ పారిశుధ్య నిర్వహణ ఎలా జరుగుతుందో స్థానిక ప్రజలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే పారిశుధ్యం మరింతగా మెరుగవుతుందని పట్టణ పరిశుభ్రతకు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సచివాలయ సెక్రెట రీలు, శానిటరీ మెస్త్రి లు తదితరులు పాల్గొన్నారు.

13 వార్డులో పారిశుధ్య పనులు

స్థానిక 13వ వార్డులోని పారిశుధ్య పనులు శుక్రవారం చేపట్టారు. వార్డు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో వార్డులోని పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ బి.రాము గురువారం పరిశీలించారు. ఎప్పటికప్పుడు చెత్త డంపింగ్ యార్డ్ కు తరలించాలని చెరువును కలుషితం చేసే వ్యర్థాలను తొలగించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

నేడు 'ఆశీల'కు వేలం

ప్రజాశక్తి-మండపేట

మున్సిపల్ మార్కెట్ ఆశీల వేలం పాటలు శనివారం నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ బి. రాము విలేకరులకు శుక్రవారం తెలిపారు. మార్కెట్ ఆశీలు, రోడ్ల మార్జిన్ పై ఆశీల వసూళ్ల హక్కుకోసం ఒక ఏడాదికి పాట నిర్వహిస్తారన్నారు. ఫుట్ పాత్ ల చిరు వ్యాపారాలు, తోపుడు బండ్ల వ్యాపారాలకు సంబంధించిన వాటిపై కూడా ఆశీల వేలం నిర్వహిస్తారన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చాంబర్‌లో కమిషనర్ ఆధ్వర్యంలో ఈ వేలం నిర్వహిస్తారన్నారు. శనివారం ఉదయం 11 గంటలకు వేలం ప్రారంభం అవుతుందన్నారు. వేలంలో పాల్గొనే వారు రూ.10 లక్షల సాల్వెన్సీ, రూ.1.50లక్షల ధరావత్తు రుసుము ముందుగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలం నిబంధనలు పాటించిన వారు మాత్రమే వేలంలో పాల్గొనడానికి అనుమతి ఉంటుందన్నారు. గతంలో మార్కెట్ ఆశీల వేలం పాట రూ.26.19లక్షలకు దక్కించుకున్నారని, పాటదారులకు సందేహాలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలోని రెవెన్యూ విభాగంను సంప్రదించాలని కమిషనర్ కోరారు.

చిన్నారులకు 'పల్స్ పోలియో' తప్పనిసరి

సమావేశములో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర పల్స్‌పోలియో నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కల మందు వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు పల్స్ పోలియో నిర్వహణపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం డిఎంహెచ్ఓ అధ్యక్షతన లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో నిర్వహించి మార్చి 3, 4, 5 తేదీల్లో నిర్వహించనున్న పల్స్ పోలియో మాపప్ కార్యక్రమం నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మనదేశంలో పల్స్ పోలియో కేసులు నమోదు కానప్పటికీ సరిహద్దు దేశాలలో కేసులు నమోదవుతున్న దష్ట్యా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పల్స్ పోలియో కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించిందన్నారు. ఆ మేరకు ఈ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణకు చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా1,45,318 మంది 0-5 పిల్లలను లక్ష్యంగా నిర్దేశించి మార్చి 3న బూత్ స్థాయిలో 983 కేంద్రాలు 1,850 టీములు, 27 ట్రాన్సిట్ పాయింట్లు, ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మార్చి4, 5 తేదీల్లో బూత్ స్థాయి లో వేయగా మిగిలిన పిల్లలకు ఇంటింటికి వెళ్లి 52 మొ బైల్ టీమ్లు చుక్కల మందు వేస్తా యన్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు బూత్ స్థాయి కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఇటుక బట్టీలు మత్స్యకార ఆవాసాలు, మురికి వాడలను అవుట్ రీచ్ ప్రాంతాలైన బైరవ పాలెం వంటి ప్రాంతాల్లో ట్రాన్సిట్ మొబైల్ బందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్రామస్థాయిలో విఆర్ఒలు, మండల స్థాయిలో ఎంపిడిఒ లు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సమన్వయం వహించాలని కోరారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి డిఐపిఆర్ ఒ,గ్రామస్థాయిలో ముందుగా అవగాహన ర్యాలీలు ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా కార్యక్రమం పై అవగాహన పెంపొందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ బివి.సత్యనారాయణ, ఐసిడిఎస్ పీడీ ఎం.ఝాన్సీ లక్ష్మి, డిఇఒ ఎం.కమలకుమారి, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి జ్యోతిలక్ష్మీదేవి, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమలత, ఆర్ బి ఎస్‌కె కోఆర్డినేట్ జాన్ లేవి, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వై.సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

సారా విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం చిక్కాల పాలెంలో సారాను విక్రయిస్తున్న వీరవెల్లి మునీశ్వరునిని అరెస్టు చేసి అతని నుంచి 15 లీటర్ల సారా స్వాధీనం చేసుకన్నామని ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు, జూదాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. సారా తయారు చేయడం లేదా విక్రయించడం లేదా రవాణా చేయడం నేరమన్నారు. అనుమతి లేని బెల్టు షాపులు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల మండలం అచ్చన్నపాలెం ఎస్‌సి కాలనీ వద్ద శ్రీలక్ష్మి మల్టీప్లెక్స్ థియేటర్ ఎదురుగా 16వ నెంబరు జాతీయ రహదారిపై లారీ ఢీకొని మహిళ మృతి చెందింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక కాలనీకి చెందిన గోగులమూడి అచ్చియమ్మ(60) స్థానిక శ్రీలక్ష్మి మల్టీప్లెక్స్ థియేటర్లో స్వీపర్‌గా పనిచేస్తుంది. చెత్త పారబోసేందుకు వెళ్లిన వెళ్తుండగా ఆమెను లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది.

రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్లరేవు

గ్రామీణ రహదారులను మండల పరిషత్ నిధులతో అభివృద్ధి చేస్తున్నట్లు ఎంపిపి రాయుడు సునీత గంగాధర్ అన్నారు. ఇంజరం పంచాయతీ పరిధిలోని పెదగోవలంక వెళ్లే రహదారి అభివృద్ధి పనులుక ఎంపిపి సునీత శుక్రవారం శంకుస్థాపన చేశారు. మండల పరిషత్ నిధులు రూ.6 లక్షలతో ఈ రహదారిని నిర్మించను న్నామని, వీటితో పాటు గ్రామంలో మరికొన్ని రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేసినట్లు సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముద్దన వెంకట శివరామ ప్రసాద్, నాయకులు రాయుడు గంగాధర్, ఎంపిటిసి కోరుకొండ కిరణ్ కుమారి, ఉపసర్పంచ్ కోరుకొండ అప్పారావు, గోవలంక సర్పంచ్ కోరుకొండ సింహాద్రమ్మ, ఎంపిటిసి మోర్త బీమాబాయి, కూరాటి వాసు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ

టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ సూపర్ సిక్స్ పథకాలను టిడిపి మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పోస్టర్లు విడుదల చేశారు. పోస్టర్లు, హోర్డింగ్స్, పలు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుంకర పావని మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో గొప్ప మార్పు వస్తుందన్నారు.

సమస్యలపై ఆరోగ్య కార్యదర్శుల వినతి

ప్రజాశక్తి-కాకినాడ

జిఎన్ఎం శిక్షణ పొందుతున్న సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు తమ సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్, స్టేట్ నర్సింగ్ డిడిలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ సచివాలయం కార్యదర్శుల సంఘం నాయకులు నీరజ, నాగవరలక్ష్మి మాట్లాడారు. సుమారు 115 మంది జిఎన్ఎం శిక్షణ పొందిన వారు పరీక్షలు సక్రమంగా రాసినప్పటికీ ఫెయిల్ అయ్యామని చెప్పారు. సరైన రీతిలో రీవాల్యుయేషన్ జరిపించి శిక్షణ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామన్నారు. పరీక్షలకు ముందు రెండు వారాలపాటు ప్రిపరేషన్ హాలిడేస్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం మోడే కుర్రు శివారు గోలకోటివారిపాలెం గ్రామంలో అత్యధిక సంఖ్యలో వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. వీరికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పార్టీలో చేరిన అందరికీ సాదరంగా స్వాగతం పలుకుతూ అందరికీ పార్టీలో ప్రాముఖ్యత కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికలు సమర్థంగా నిర్వహించేందుకు శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు శిక్షణ తరగతులు ఎంతో దోహదపడతాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో శుక్రవారం సెక్టోరియల్, పోలీస్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై రెండు రోజులపాటు జరిగే శిక్షణ తరగతుల ప్రారంభ సభలో శుక్రవారం ఆయన మాట్లాడారు.

ఎన్నికలకు సంబంధించిన ప్రతి అధికారి, సిబ్బంది పూర్తిస్థాయిలో ఎన్నికల నిర్వహణపై నిర్వహించే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి టీమ్ తమ రోజువారీ రిపోర్టును, వీడియోలను రిజిస్టర్‌లో పొందుపరిచి సాయంత్రానికి తమ టీమ్ లీడర్‌కు అందజేయాలన్నారు. పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 200 పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నారు. 22 మంది సెక్టోరియల్, 22 మంది పోలీసులు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్నారన్నారు. అనంతరం ఇవిఎం, వివి.పాట్స్, ఏజెంట్లు, మాక్ పోల్ తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి లతా కుమారి, డిఎల్‌పిఒ బాలామణి, సిఐ రవికుమార్, ఎస్ఐ వి.సురేష్, మున్సిపల్ డిఇ ఆదినారాయణ రావు పాల్గొన్నారు.

గాద్గేబాబా చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మైనార్టీ బిసి సంఘం నాయకులు

కోటిపల్లిలో గాద్గే బాబా జయంతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రముఖ సంఘ సంస్కర్త, కులనిర్మూలన, ఆధ్యాత్మిక చైతన్యం వంటి కార్యక్రమాలలో ప్రజలను చైతన్యపరిచిన సంత్ గాద్గేబాబా 148 జయంతిని శుక్రవారం కోటిపల్లిలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మైనార్టీ బిసి సంఘం కమిటీ సభ్యుడు కొత్తపల్లి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం నాయకులు కానీలవీరభద్రరావు, వెదురు పావులూరి వీర్రాజు మాట్లాడుతూ మహారాష్ట్ర అమరావతి జిల్లాలో పుట్టిన సంత్ గాద్గేబాబా రజకులకు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ బిసి సంఘం నాయకులు యాట్ల నాగేశ్వరరావు, పొతాబత్తుల విజయ్ కుమార్, పాలెపు ధర్మారావు, కణితి రాంబాబు, మీసాల సురేష్ కృష్ణ, వి.దుర్గారావు, డి.నాయక్, వై. సూరిబాబు, జి. సుబ్రమణ్యం,వై.పండు , జి. పద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులపై దాడులకు పాల్పడిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి -ముమ్మిడివరం

పాత్రికేయులపై దాడులు పాల్పడిన దోషులను శిక్షించాలని ముమ్మిడివరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గెడ్డం సురేష్ బాబు డిమాండ్ చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దివి వెంకన్న బాబు అధ్వర్యంలో శుక్రవారం నిరసన ఆందోళన చేపట్టారు.ఈ ఆందోళనలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సురేష్ బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛ ను హరించే విధంగా జర్నలిస్టులపై దాడులు చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా జర్నలిస్టుల రక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ మన్యంకు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో పిసిసి సభ్యుడు పి జగ్గపరాజు, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షుడు వడ్డీ నాగేశ్వరరావు, అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంటెద్దు బాబి, కాట్రేనికోన మండల పార్టీ అధ్యక్షుడు అయితాబత్తుల పండు బాబు, కంచు స్థంభం సోని, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు పాలెపు ధర్మారావు, పెమ్మాడి స్వామి, చెల్లూరి బాలకృష్ణ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

యానాం వార్తలు

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్

ప్రజాశక్తి-యానాం

యానాం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వాలీబాల్, కోకో, కబడ్డీ, టగ్ ఆఫ్ వార్ ఆటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణ సుధాకర్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి తిర్రి గోపి పాల్గొన్నారు.

25న జిప్‌మర్ ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి-యానాం

నియోజకవర్గంలో రూ.48.85 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన జిప్మర్ ఆసుపత్రి కన్సల్టెన్సీ యూనిట్‌ను ప్రధాని మోడీ ఈ నెల 25న గుజరాత్ నుంచి వర్చువల్ పద్ధతిలో ప్రారంభించనున్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో రూ.కోట్ల కేంద్ర నిధులతో నిర్మించిన జిప్మర్ యూనిట్ ప్రారంభం నేపథ్యంలో ఆర్ఎఒ మునిస్వామి, పుదుచ్చేరి జిప్మెర్ డైరెక్టర్ రాకేష్ అగర్వాల్, డిప్యూటీ డైరెక్టర్ కృష్ణ గోపాల్ గోయల్ ఇప్పటికే ఏర్పాట్లను పరిశీలించారు.

'కిట్స్'లో ఫ్రెషర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురంలో గల రాజరత్న కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల్లో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాజారత్న కిట్స్ కళాశాల సిఇఒ రామారావు, ఎఒ రవిధర్, టిపిఒ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులంతా క్రమశిక్షణతో విద్యనభ్యసించి ప్రగతి పథంలో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం స్పోర్ట్స్‌లో విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించారు. అనంతరం అధ్యాపక బృందాన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఎం.పవన్, ఇతర ఉపాధ్యాయులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

రైతులపై కాల్పులకు నిరసన

రామచంద్రపురంలో న్యూడెమోక్రసీ నాయకుల నిరసన

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఢిల్లీ బోర్డర్ లో రైతులపై పోలీసులు కాల్పులను ఖండిస్తూ శుక్రవారం పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎఐకెఎమ్ఎస్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నాయకులు వి. భీమా శంకర్, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు యు.గనిరాజు, పిడిఎస్‌యు ఉమ్మడి తూర్పు జిల్లా నాయకులు బి. సిద్ధూ మాట్లాడుతూ రైతాంగం రెండవదఫా పోరాటాలకు దిగాల్సిన పరిస్థితులకు మోడీ ప్రభుత్వమే కారణమని తీవ్రంగా విమర్శించారు. దేశ ప్రజలందరూ రైతాంగానికి మద్దతుగా నిలిచి మోడీ ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కె.గంగవరం మెయిన్ రోడ్ లోనూ నిరసన కార్యక్రమాలు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రైతు కూలీ సంఘ నాయకులు, చింతా రాజా రెడ్డి, అంబటి కృష్ణ, వీరబోయిన బుజ్జి, మేడిశెట్టి రామకష్ణ,రెడ్డి శేషయ్య, సత్యనారాయణ, మహాలక్ష్మి, రమణ, నూక రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా నిలవాలి

అమలాపురం రూరల్ ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల పోరాటానికి ఎపి రైతులు అండగా నిలవాలని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ(ఆర్‌సిపిఐ) పిలుపునిచ్చింది. శుక్రవారం జనుపల్లి లో ఆర్‌సిపిఐ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.నాగమణి, సహాయ కార్యదర్శి కొట్టాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ రైతులు తమ తీరని డిమాండ్ల సాధనకు ఢిల్లీ వైపు సాగిన చలో ఢిల్లీ ఆరంభమైనప్పటినుంచి మోడీ ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సష్టిస్తూ భద్రతా బలగాలతో రైతులపై దాడులు చేస్తోందన్నారు. ఈ దాడుల నేపథ్యంలో శుభకరం సింగ్ అనే యువ రైతు తూటాలకు బలయ్యా డని విచారం వ్యక్తం చేశారు. రైతులపై ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం పోలీసుల చేత చేస్తున్న దాడులను ఆపాలి, రైతుల డిమాండ్లను పరిష్కరించాలి, మరణించిన రైతుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పుప్పాల రామకృష్ణ, వి.సూరిబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జనుపల్లిలో ఆర్‌సిపిఐ నాయకుల నిరసన

అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత: మంత్రి విశ్వరూప్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిచ్చి అమలు చేస్తోందనిరాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలో బండారులంక గ్రామంలో గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత అధ్యక్షతన నిర్వహించిన పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. తొలుత గ్రామంలో వేదాంత కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులైన రూ.38లక్షల అంచనా విలువతో నిర్మించిన అంబేద్కర్ కమ్యూనిటీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా మనబడి నాడు నేడు మొదటి దశ కార్యక్రమంలో భాగంగా బండారులంక గ్రామంలో సుమారు రూ.44.87 లక్షల అంచనా వ్యయంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధునికరించిన వసతులను మంత్రి ప్రారంభించారు. అదే గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం నిధులైన రూ.23.94 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం-2 ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యా వ్యాప్తి కై మనబడి నాడు నేడు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ కు దీటుగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతూ పిల్లలు బడికి ఆకర్షితులయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. పేదల తలరాతలు మార్చే శక్తి కేవలం విద్యకు మాత్రమే ఉందని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యాప్తికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పాఠశాలలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు, 8వ తరగతి నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకునే దిశగా బైజూస్ కంటెంట్ ట్యాబులను ఉచితంగా అందిస్తోందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు పొందడంలో ఆంగ్ల భాషకు ఉన్న ప్రాధాన్యతను గుర్తిస్తూ ఆ దిశగా ఆంగ్ల మాధ్యమంలో విద్యావ్యాప్తికి రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. అమ్మ ఒడి, జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన, జగనన్న విద్యా కానుక, జగనన్న విదేశీ విద్యా దీవెన తదితర పథకాలు ప్రవేశపెట్టి కార్పొరేట్ కు దీటుగా వసతులను పాఠశాలల్లో తీసు కుని వచ్చి విద్య పట్ల పిల్లలలో ఆసక్తిని పెంపొందిస్తూ ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పినిపే విశ్వరూప్ సతీమణి బేబీ మీనాక్షి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ దంగేటి దోలామణి రుద్ర, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రామ్ గోపాల్, పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ రాజకుమార్, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బండారులంకలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి విశ్వరూప్ తదితరులు

కామనగరువు గ్రామ పంచాయతీ ఏరియాలో సర్పంచ్ నక్క అరుణకుమారి చంద్రశేఖర్ అధ్యక్షతన మంత్రి పినిపే విశ్వరూప్ పలు అభివద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. మంత్రి కరక్కాయ పేటలో రూ.30 లక్షల తో నిర్మించిన సిసి డ్రెయిన్, అప్పన పేటలో రూ.47లక్షలతో నిర్మించిన గ్రావెల్ రోడ్డు, సిసి రోడ్డు, నల్ల గార్డెన్ నందు సిఎస్ఆర్ నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజుల పూడి భాస్కర రావు, ఎంపిటిసి సభ్యులు, వార్డు సభ్యులు, వైసిపి గ్రామ కమిటీ సభ్యులు, వైసిపి నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస్,ఆర్డబ్ల్యూఎస్ చిన్న బాబు, పంచాయతీ కార్యదర్శి ఎస్‌విఎస్.రాజేశ్వరరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

'జెవిఎల్'కు డాక్టరేట్ ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రిటైర్డ్ ఉపాధ్యాయునిగా విద్యా, సామాజిక సేవ రంగాల్లో చేస్తున్న సేవలను గుర్తిస్తూ మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ జెవిఎల్ నరసింహారావుకు డాక్టరేట్ ప్రకటించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. రానేలంక మొల్లి గ్రామానికి చెందిన నరసింహారావు మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో ఆంగ్ల భాష బోధన, సాహిత్యం, వ్యాస రచనలతో పాటు సామాజిక సేవలకు చేస్తున్న కృషిని గుర్తించి హర్యానాలోని పరిధాబాద్‌కు చెందిన మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ శుక్ర వారం ఆయనను డాక్టరేట్ కు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా డిఇఒ ఎం.కమల కుమారి, ఎల్టై సభ్యులు జనిపల్లి సత్య నారాయణ తదితరులు హర్షం వ్యక్తంచేశారు.



జెవిఎల్ నరసింహారావుకు ప్రకటించిన డాక్టరేట్

ఓట్ల సవరణ, నమోదుపై సమీక్ష

ప్రజాశక్తి-మండపేట

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఓట్ల సవరణ, ఓట్ల నమోదు తదితర అంశాలు వచ్చిన దరఖాస్తులపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో తహశీల్దార్ ఎం.సురేష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబులతో పలు పార్టీల రాజకీయ నాయకులతో పాటు మున్సిపల్ కమిషనర్ బి.రాము తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

శాంతిభద్రతలకు సహకరించాలి : సిఐ

ప్రజాశక్తి- కడియం

గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు పోలీసులకు సహకరించాలని కడియం సిఐ బి.తులసీధర్, ఎస్ఐ కృష్ణసాయి కోరారు. కడియం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ ప్రజలు ప్రతి చిన్న విషయానికి గొడవలకు పోరాదన్నారు. చిన్నచిన్న సమస్యలను స్థానికంగా పరిష్కరించు కోవాలన్నారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలు దృష్ట్యా ఇప్పటి నుంచే గ్రామాల్లో ప్రత్యేక నిఘా పెట్టామన్నారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెలుగు బంటి నాని, నాయకులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-యంత్రాంగం

పలచోట్ల టిడిపి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.

ఆలమూరు మండలంలోని మడికిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని, వచ్చిన వెంటనే మడికి అంతరాష్ట్ర కూరగాయల మార్కెట్ ను అన్ని సదుపాయాలతో అభివృద్ధి చేస్తానని అన్నారు. మార్కెట్లో పర్యటిస్తున్న బండారుకు రైతులు, మార్కెట్ వ్యాపారులు కాలీఫ్లవర్ ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమాల్లో దొండపాటి సుబ్బరాజు, మెర్ల గోపాల స్వామి, ఈదల రమేష్, అడ్డాల సత్యనారాయణ రాజు, చెల్లుబోయిన సింహాచలం, సలాది నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది కె.సునీల్, మల్యాల రాజేష్, కొత్తపల్లి కష్ణ, ఒంటిపల్లి సతీష్, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.



మడికి మార్కెట్లో బండారుకు స్వాగతం పలుకుతున్న రైతులు, వ్యాపారులు

మండపేట19, 21 వార్డుల్లో

మండపేట పట్టణంలోని 19,21 వార్డుల్లో 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంలో శుక్రవారం పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, టిడిపి శ్రేణులతో ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

ఎంఎల్ఎ వేగుళ్ల మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి చెందలేదని అన్నారు. ప్రజలందరికీ న్యాయం జరగాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడంలో ఆయనకు సాటి ఎవరూ లేరని అన్నారు.త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి జనసేన పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
O.S. 68/2017
Between:
వాది: యేలేటి వీర వెంకట సత్తిబాబు
ప్రతివాదులు: గల్ల కోటేశ్వరరావు (died) వగైరా
D-4: ఆత్మూరి కాసులమ్మ
W/o. సాయిబాబు, 55 సం॥లు,
గృహిణి, రాజుగారి సందు, పెద్దాపురం.
ప్రకటన
పై నెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన ఆత్మూరి కాసులమ్మ, W/o. సాయిబాబు, రాజుగారి సందు, పెద్దాపురంనకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను గ్రామంలో లేనట్లుగా తిరిగి వచ్చుచున్నందున ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా, ది. 27-2-2024వ సం॥రం తేదీన మీరు ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల సదరు దావా నుండి మిమ్ములను ఎక్స్‌పార్టీ చేసి మీ మీద ఎక్స్‌పార్టీ డిక్రీ పొందగలరని తెలియజేయడమైనది.
కె.వి.రాయుడు
వాది తరపు అడ్వకేటు, పెద్దాపురం

IN THE HONOURABLE COURT OF THE M.A.C.T.-CUM-IVth ADDITIONAL DISTRICT JUDGE FOR SC AND ST COURT AT VIZIANAGARAM
M.O.P. 419/2023
Between:
Mallajyosula Padmaja ...Petitioner
And: **Routhu Gurumurty and Others** ...Respondents
To, **1 Respondent:**
Routhu Gurumurty S/o Laxmanareddy, aged about 44 years, driver of bus AP.02 TE 0174,r/o D.No. 186, Main road, Isukaptla, Pangidi village, Kovvuru mandal, West Godavari District.
Please take notice that the above named petitioner filed the above M.V.O.P 419/2022 against you and others for claiming compensation on account of injuries sustained by her in a motor vehicle accident and the matter coming for your appearance and stands posted to **29-02-2024,** on that day your personally or through your Advocate attend before the **Honorable Court at 10-30 A.M.,** failing which the Honorable Court will be heard and determined in your absence exparte as per Law.
V.SAMBA.MURTHY
ADVOCATE,
VIZIANAGARAM, CELL: 9177559153.

ప్రకటన
మహారాజశ్రీ తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
OS No. : 590 / 2023
మధ్య :
కొలుకులూరి కేధారి, తండ్రి : కోటేశ్వరరావు, హిందువు, వయస్సు 40 సం.లు, వ్యాపారం, డోర్ నం.12-40, వెంకటగిరి-2, పిడింగొయ్యి, రాజమహేంద్రవరం రూరల్, తూర్పు గోదావరి జిల్లా. ...వాది
మరియు
కాప సత్యనారాయణ తండ్రి : నాగేశ్వరరావు, హిందువు, వయస్సు 40 సం.లు, C/o. త్రిబతి శ్యామ్ సుందర్, డోర్ నం.2-28 -116, శాంతి నగర్, 3వ వీధి, ఓల్డ్ లిటిల్ ప్యారడైజ్ స్కూలు వెనుక, నిడదవోలు, పశ్చిమ గోదావరి జిల్లా. ... ప్రతివాది
పై దావా గ్రంధములో వాది, ప్రతివాదికి ఎన్నిమార్లు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినను, ప్రతివాది ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున, శ్రీ కోర్టు వారు ఈ పత్రిక ప్రకటన ద్వారా ప్రతివాదికి తెలియచేయునది దివి.28-02-2024వ తేదీన శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం గం.10-30 ని.లకు ప్రతివాది వ్యక్తిగతంగా గాని, ప్లీడరు సమక్షంలో గాని హాజరు అయి ఏమైనా అభ్యంతరాలు ఉంటేగాని, వాదనలు గాని తెలుకోవలెను లేనిచో శ్రీ కోర్టువారు, ప్రతివాది పరోక్షంలో దావా తీర్మానించెదరని తెలియచేయుచున్నాము.
ఇట్లు
జి. మోహన వంశీ, న్యాయవాది
పాండురంగ నగర్, దానవాయిపేట,
రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా.
రాజమండ్రి,
22-02-2024.
సెల్: 94414 85759